మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## పనులు నాణ్యతతో చేపట్టాలి..

**- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ - మినీట్యాంక్ బండ్ నిర్మాణ పనుల పరిశీలన**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** మినీ ట్యాంక్ బండ్ వద్ద చేపట్టిన శిల్పారామం, నెక్లెస్ రోడ్డు,సస్పెన్షన్ బ్రిడ్జీ, ఐలాండ్ పనులు నాణ్యతగా చేపట్టాలని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు శనివారం ఆయన ట్యాంక్ బండ్ పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. పట్టణానికే ఆకర్షణీయంగా మినీ ట్యాంక్ బండ్ నిలుస్తుందని,తీగల వంతెన, ఐలాండ్ మహబూబ్‌నగర్ ఐకాన్‌గా నిలుస్తాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు ఏమాత్రం తగ్గకుండా శిల్పారామం పనులు చేపట్టినట్లు వివరించారు. గతంలో మురుగునీరు, కంపచెట్లతో కూడిన ప్రాంతం నేడు ఓ చారిత్రాత్మక ప్రదేశంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



మినీట్యాంక్ బండ్ పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## జోడెద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**గద్వాల టౌన్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** గద్వాల 23 వ వార్డు, తెలుగుపేటలో మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కబీర్‌దాస్ నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన జోడెద్దుల బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డికె అరుణ పాల్గొని వృషభరాజులకు పూజా కార్యక్రమం నిర్వహించి పోటీలు ప్రారంభించారు. ఈసందర్భంగా రైతులు డికె అరుణను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం క్రిష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, గద్వాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ టపాల రామాంజనేయులు, బిజెపి గద్వాల పట్టణ అధ్యక్షులు బండల వెంకట్రాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు మీర్జాపూర్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖ కన్వీనర్ లక్ష్మన్న, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జమ్మిచెడ్ ఆనంద్, గద్వాల మండల అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మల్దకల్ మండల అధ్యక్షులు అల్వాల రాజశేఖర్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసాయి హరిప్రసాద్, బిజెవైఎం జిల్లా సెక్రెటరీ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.



జోడెద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న డికె అరుణ

## మహాశివరాత్రి వేడుకల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ

**అచ్చంపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గంలోని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ రాములును, భరత్‌ప్రసాద్‌లను ఆలయ ఈఓ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ రాములు, భరత్‌ప్రసాద్‌లను శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందూర్ సుధాకర్, పలువురు నాయకులు శరణ్‌గౌడ్, లింగస్వామి లింగంయాదవ్, తిరుపతిరావు, నాగయ్యగౌడ్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రాములు, భరత్‌ప్రసాద్

## మార్చి15,16న న్యాక్ బృందం ..

**- డా.బీఆర్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థులు సహకరించాలి**

**- కళాశాల ప్రిన్సిపాల్ అప్పీయ చిన్నమ్మ**

**జడ్చర్ల, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మార్చి 15,16న నేషనల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్)బృందం పర్యటనకు రానున్న నేపథ్యంలో కళాశాలకు గ్రేడ్ వచ్చేలా అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులు, సిబ్బంది సహకారం అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ అప్పీయ చిన్నమ్మ కోరారు. ఆ రెండు రోజులు అందరూ కళాశాలకు హాజరయ్యేలా చూడాలని కోరారు. కళాశాలకు మంచి గ్రేడ్ వస్తే మరింత గుర్తింపు వస్తుందన్నారు. కళాశాలను మరింత అభివృద్ధి చేసేందుకు గ్రేడ్ దోహదం చేస్తుందని, ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో కళాశాలకు మంచి గుర్తింపే లభించిందన్నారు. కావునా పూర్వ విద్యార్థులు సహకారం అందించాలని కళాశాల అభివృద్ధికి తమవంతుగా భాగస్వాములు కావాలని అలుమ్నీ కన్వీనర్ పి శ్రీనివాసులు, తెలంగాణ బొటానికల్ గార్డెన్ కోఆర్డినేటర్ బి సదాశివయ్య ఒక ప్రకటనలో కోరారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ అధికార ప్రతినిధి మంద

**ఇటిక్యాల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని శనివారం ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరి దేవి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారికి ఆలయ ఈఓ పురందరకుమార్, ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, అర్చకులు, పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈసందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రమే కాక భారతదేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అలాగే జోగులాంబ జిల్లా ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, నిండు నూరేళ్ల జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. వీరివెంట వడ్డేపల్లి మాజీ జడ్పీటిసి శ్రీనివాసులు, అంజి, దానం తదితరులు ఉన్నారు.



మంద జగన్నాథంకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ చైర్మన్

- లక్షలాది ఎకరాలకు ఆయకట్టు
- పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే పేదరికం శాశ్వతంగా దూరం
- కేఎల్ఐతో ఎండాకాలంలోనూ వాగులు పారుతున్నాయి
- మీడియాతో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్‌లో భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు



# పాలమూరు పాజ్రెక్టును .. పూర్తి చేసి తీరుతాం..!

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** ఆరు నూరైనా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి తీరుతామని రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్పష్ట చేశారు. మహాశివరాత్రి సందర్భంగా వీరన్నపేట పెద్ద శివాలయంలో దర్శనం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. పాలమూరు ప్రాజెక్టుకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని, కరువు శాశ్వతంగా దూరం అవుతుందన్నారు. సాగునీటి లభ్యత పెరిగే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని, స్వరూపమే మారుతుందన్నారు. కేఎల్ఐ పథకం ద్వారా ఎండాకాలంలోనూ కాలువల్లో, వాగుల్లో నీరు నిండుగా పారుతుందన్నారు. చెరువుల పూడిక తీత వల్ల నీటి లభ్యత పెరిగిందన్నారు. పాలమూరును ప్రాజెక్టును పూర్తి చేసి అన్నదాతలకు సర్కార్ అండగా నిలుస్తుందన్నారు. అనంతరం న్యాగంజ్ నీలకంఠ మల్లికార్జున స్వామి, షిర్డీ సాయిబాబా మందిరం, శ్రీ మాతా రాజేశ్వరి మందిరాల్లో మంత్రి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహబూబ్‌నగర్ నుంచి శ్రీశైలం వరకు దారిపొడవునా ఎటు చూసినా శివనామస్మరణతో మోగి పోతున్నదన్నారు. ఆధ్మాత్మికత వెల్లివిరిసేలా తెలంగాణ ప్రభుత్వం ఆలయాను అభివృద్ధి చేసిందని తెలిపారు. ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి

**బ్రహ్మకుమారీస్ ఓ టార్చ్ లైట్..**
**వారి సేవలు ఎంతో విలువైనవి**

ఎందరో అజ్ఞానులను విజ్ఞానులుగా మార్చడంలో బ్రహ్మకుమారీస్ సంస్థ ఓ టార్చ్ లైట్‌లా పని చేస్తున్నదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో మెట్టుగడ్డ నూతన కేంద్రం వద్ద మహాశివరాత్రి సందర్భంగా మంత్రి జెండా ఆవిష్కరించారు. మహాదేవుడికి ప్రత్యేక పూజలు చేశారు. ద్వాదశ జ్యోతిర్లింగాల రథాన్ని దర్శించుకున్నారు. కుల, మత జాతి వివక్ష లేకుండా బ్రహ్మకుమారీలు నిస్వార్థంగా సేవ చేస్తారని మంత్రి తెలిపారు. వారి సేవలు ఎంతో విలువైనవి ప్రశంసించారు. మానవ జాతిలో స్వార్థం,ఈర్ష్య, అసూయ,ద్వేషం పెరిగిపోయాయన్నారు. కొందరు రాక్షసత్వంతో ప్రవర్తిస్తున్న తరుణంలో బ్రహ్మకుమారీలు నిస్వార్థంగా మంచిని శాంతిని బోధిస్తున్నారన్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ నర్సింహులు,కౌన్సిలర్ నీరజవిట్టల్ రెడ్డి,బ్రహ్మకు మారీల ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి బీకే మహాదేవి, బీకే మంజు ఉన్నారు.



శివలింగానికి పూజలు చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### మహాశివరాత్రి సందర్భంగా జోగులాంబ బాలబ్రహ్మేశ్వర..

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**అలంపూర్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ జోగులాంబ దేవి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అంతకు ముందు ఆలయ ఛైర్మన్ శ్రీనివాసరాజు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ కవిత వెంట స్థానిక అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు డా.వి.ఎం అజయ్, వివిధ శాఖల కార్పోరేషన్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పూజాకార్యక్రమంలో ఎమ్మెల్సీ కవితతో పాటు పాల్గొన్న ఎమ్మెల్యేలు,నాయకులు

# మన్యంకొండకు పోటెత్తిన భక్తులు..!

**శివాలయంలో భక్తుల ప్రత్యేక శివరాత్రి పూజలు**

**దేవరకద్ర, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** దేవరకద్ర, మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానం శనివారం భక్తజన సందోహంతో పోటెత్తిపోయింది. శివరాత్రి విశేష దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా నుండే కాక వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు మన్యంకొండకు వేలాదిగా తరలివచ్చారు. దీంతో మన్యంకొండ దేవస్థానం భక్తజన సందోహంతో పులకించిపోయింది. వివధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు దేవస్థానం ముందున్న కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. విశేషాలను పురస్కరించుకుని స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి పలు పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**శివాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు...**

మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శివాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగ భక్తులు ఈ పూజలు నిర్వహించారు. శివాలయంలో శివలింగాన్ని నాగపణితో అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే శివలింగాన్ని వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, పర్యవేక్షకుడు నిత్యానందచారితో పాటు పాలక మండలి సభ్యులు,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండ కోనేరులో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



మన్యంకొండలో స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

# కన్నుల పండువగా మహాశివరాత్రి వేడుకలు..



ఆలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జడ్జీ కుమారస్వామి దంపతులు

- గుండాల అంబరామలింగేశ్వర స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు
- శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు
- భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు
- ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు

**వెల్దండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలో శనివారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలను భక్తులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయంతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాలను విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. హిందు సంప్రదాయంలో మహాశివరాత్రి అత్యంత పవిత్రమైన రోజుగా పరిగణిస్తారు. శివలింగం ఉద్భవించిందని ప్రతిధి. సాక్షాత్తు గంగాదేవీని శిరస్సును ధరించిన మంగళ స్వరూపుడు పరమ శివుడు. ఆ స్వామికి పరమ పవిత్రమైన జలాలతో అభిషేకం చేస్తారు. సముద్ర జలాలు, పుష్కర జలాల్లో స్నానం చేస్తే లభించేంత పుణ్యఫలం పరమేశ్వరుడికి అభిషేకం చేస్తే అంతే పుణ్యఫలం లభిస్తుందన్నారు. పరమ పవిత్రమైన మాసంలో చిట్ట చివరి పండుగ మహాశివరాత్రి. పర్వదిన వేడుకలు అంబరామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. తెల్లవారుజాము నుంచే పరమశివుని అనుగ్రహం పొందాలని, దైవదర్శనం, అభిషేకాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. అంబరామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జీ, అసిస్టెంట్ సెషన్ జడ్జి కుమారస్వామి దంపతులు, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు ధ్యాప విజితారెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి లను ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. శివాలయంలో అర్చకులు ఎమెమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ దంపతులు, యెన్నం భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ, ధ్యాప విజితారెడ్డి, ఉప్పల వెంకటేష్, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలచే శివలింగంకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ప్రముఖులను ఆలయ అర్చకులు, నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారికి కూత వేటు దూరంలో ఉన్న అంబరామలింగేశ్వరస్వామి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సప్త గుండాలు కలిగి నిరంతరం అభివృద్ధి దిశగా పయాణిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత ం సీఎం కేసీఆర్ దేవాలయాల అభివృద్ధికి అత్యంత నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారు. గ్రామాల్లోని పురాతన దేవాలయాలకు దూప, దీప నైవేద్యాలతోపాటు అర్చకులకు వేతనాలు అందిస్తున్నారన్నారు. దేవాలయాల అభివృద్ధిలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాదాయ శాఖ నుంచి అత్యధిక నిధులు కేటాయించి దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల జంగయ్యయాదవ్, మహేష్‌యాదవ్‌లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ, సంజీవ్‌కుమార్‌యాదవ్‌లు ప్రారంభించారు. ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో తలకొండపల్లి మండల ఎంపీపీ నిర్మల శ్రీశైలం, నాయకులు భాస్కర్‌రావు, గోళి సురేందర్‌రెడ్డి, యెన్నం కృష్ణారెడ్డి, పాపిశెట్టి రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం కృష్ణయ్య, కోర్టు సీనియర్ అసిస్టెంట్ రామునాయక్, ఆలయ అర్చకులు బాలస్వామి శర్మ, కృష్ణయ్యశర్మ, శివప్రసాద్‌శర్మ, సంతోష్‌శర్మ, నరహరిశర్మ, సురేష్‌శర్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఐరన్ ఫ్యాక్టరీతో జల,వాయు కాలుష్యం..

**- ఫ్యాక్టరీని సీజ్ చేయకుంటే ఉద్యమిస్తాం**

**- దీక్షకు సంఘీభావం తెలిపిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనురుధ్‌రెడ్డి**


**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి18,ప్రభాతవార్త:** బాలానగర్ మండలం గుండేడు గ్రామంలోని ఐరన్ ఫ్యాక్టరీ వల్ల వాతావరణం కాలుష్యం ఏర్పడి ఫ్యాక్టరీ వ్యర్థ జలాలు భూమిలోకి చేరి జల కాలుష్యం ఏర్పడి జనాలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని టీపీసీసీ పధ్రాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు శనివారం గత కొన్ని రోజులుగా ఫ్యాక్టరీని మూసేయాలని నిరసన దీక్ష చేపట్టిన గ్రామస్తులకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జల, వాయు కాలుష్యానికి గురై జనాలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని, నియోజవర్గ ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. ఫాక్టరీ నుంచి వస్తున్న కాలుష్యాన్ని నియంత్రించాలని లేదంటే ఫ్యాక్టరీని మూసేయాలని, ప్రభుత్వం స్పందించి ఎడల బాలానగర్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న అనురుధ్‌రెడ్డి

## బీచుపల్లి పుణ్యక్షేత్రంలో భక్తుల సందడి

**ఇటిక్యాల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆలయాలలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని భక్తుల సందడి నెలకొంది. శనివారం మహాశివరాత్రి కావడంతో నది పుష్కర ఘాటు సమీపంలో ఉన్న శివాలయం,కోదండ రామాలయం, ఆంజనేయస్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి కావడంతో బీచుపల్లి పుణ్యక్షేత్రం భక్తులతో కోలాహలంగా మారింది.



బీచుపల్లి శివాలయంలో పూజలు..

## సర్పంచ్ మల్లయ్య మొదటి వర్ధంతి వేడుకలు..

**ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పలువురు నాయకులు**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**కల్వ కుర్తి మండలం మార్చాల గ్రామానికి ఆవ మల్లయ్య సర్పంచ్‌గా ఎన్నికై గ్రా మాభివృద్ధికి తోడ్పాటు చేసి సర్పంచ్‌గా బాధ్యతలు చేపడుతూ గుండెపో టుతో మృతి చెందడం బాధకరమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మల్ల య్య మొదటి వర్ధంతి కార్యక్ర మానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొం డపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, తలకొండపల్లి మండల ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్‌లు విచ్చేసి మల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్, కాంగ్రెస్ నాయకులు నిజా మొద్దిన్, రామానుజన్, యాదయ్య, మల్లయ్య కుటుంబ సభ్యులు మల్లమ్మ, తిరుపతి, గణేష్, భీరయ్య, చంద్రశేఖర్, శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గ్రామాలాభివృద్ధే లక్ష్యం...



**వెల్దండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**గ్రామాలాభివృద్ధే తమ లక్ష్యమని ఎంపీటీసీ మోతిలాల్‌నాయ క్, రాఘాయిపల్లి గ్రామ సర్పంచ్ అచ్చాలు అన్నారు. వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామంలో ఎంపీ రాములు నిధులతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి చౌదర్‌పల్లి గ్రామాభివృద్ధికి ఎంపి రాము లు రూ.20లక్షల నిధులు మంజూరు చేశారని, విడతల వారిగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బక్యానాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, రాములు, వార్డు సభ్యులు చాంద్‌పాషా, కృష్ణయ్య, రాజు, పాండు, మెండె కొండలుయాదవ్, వెంకట్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పండ్ల వితరణ



**కల్వకుర్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కన్యాకపరమేశ్వరి దేవాలయంలో వాసవీ, వనితాక్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు పండ్ల వితరణ కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు, ఇంటర్నేష నల్ డైరెక్టర్ కల్వ హరికృష్ణల చేతుల మీదుగా చేపట్టారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్‌బా బు మాట్లాడుతూ హిందు సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలను నిర్వ హించుకుంటారని, శివరాత్రి పర్వదినాన్ని నియమ నిష్టలతో చేపడుతారన్నారు. కలిమిచెర్ల స్వా తిగోపాల్, వాసవీ వనితాక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీలక్ష్మి, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు కల్వ లక్ష్మి ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి ధనలక్ష్మి అశోక్‌లు పండ్ల వితరణ కార్యక్రమానికి స హకరించారు. కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ ఇరువెంటి రమేష్, జిల్లా ఇన్‌చార్జి కలిమిచెర్ల గోపా ల్, రీజినల్ సెక్రటరి జూలూరి సత్యనారాయణ, జోన్ చైర్మన్ పోల విజయ్‌కుమార్, జూలూరి ప్రకాష్, శ్రీధర్, రాఘవేందర్, వెంకటేష్, స్వాతి, మౌనిక, రేణుక, కావ్య తదితరులు ఉన్నారు.

## గరుడ సేవ సన్నిధిలో జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని శ్రీ లక్ష్మిపద్మావతి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం మహారాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఆలయాన్ని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉత్సవాల్లో భాగంగా గరుడ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్ ముఖ్యఅతిథిగా హజరై స్వామివారిని దర్శించుకొని ప్ర త్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయకమిటీ నిర్వాహకులు కల్వమనోహర్, కల్వ హరి కృష్ణ, కల్వరమేష్‌లు భరత్‌ప్రసాద్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పోటీల్లో గెలు పొందిన చిన్నారులకు బహుమతులను ప్రధానం చేశారు. మహిళలతో కోలాటాలు నిర్వహించారు.

## మహాశివరాత్రి పర్వదినాన ట్రాక్టర్ రివర్స్ పోటీలు



**ఊర్కొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**ఊర్కొండ మండలం తిమ్మ న్నపల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్క రించుకొని ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 50 మంది డ్రైవర్లు పాల్గొనగా మొదటి బహుమతి ఊర్కొండ మండల కేంద్రానికి అనిల్‌కు రూ.5వేలు నగదు, ద్వితీయ బహు మతి తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన దండు ఆంజనేయులుకు రూ.2500ల నగదు పారితోషికం అందించారు. ట్రాక్టర్ రివర్స్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన అనిల్‌గౌడ్ మొదటి బహుమతి సాధించడం పట్ల ఊర్కొండ మండల యువకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# కన్నుల పండువగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణోత్సవం

**వెల్దండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో శనివారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు కన్నుల పండువగా వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని మామిడి తోరణాలు, విద్యుద్దీపాలతో శోభయమానంగా అలంకరించి కళ్యాణోత్సవం వేదమంత్రోచ్చారణల మధ్య అంగరంగా వైభవంగా కొనసాగించారు. కళ్యాణోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, జాతీయ ఓబీసీ మాజీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు



స్వామి వారి కళ్యాణోత్స వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దంపతులు, పలువురు నాయకులు

అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు వై.కృష్ణారెడ్డి, ఉప్పు ఆంజనేయులు, చిందం కృష్ణయ్య, తాటికొండ కృష్ణారెడ్డి, గోళి సురేందర్‌రెడ్డి, అమర్‌నాథ్,



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మదన్‌గౌడ్, అన్నదానం కృష్ణయ్యచారి, పాండురంగాచారి, అంజయ్యచారి, శ్రీనివాసాచారి, కనుకయ్య, మిర్యాల రాజయ్య, పద్మమ్మ, రామాచారి, నాగయ్యచారి, ప్రతాప్‌చారితో పాటు తదితరులు ఉన్నారు.

# చెంచుల సాంప్రదాయ పద్ధతిలో భ్రమరాంబిక మల్లికార్జునస్వామి కళ్యాణం



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**లింగాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** అనాదిగా వస్తున్న చెంచు ఆచారాలను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా భౌరాపూర్‌లో మల్లికార్జునస్వామి భౌరమ్మ కళ్యాణాన్ని వైభవంగా జరిపించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శివరాత్రి పర్వదినాన ఆదివాసీల ఆరాధ్య దైవం మల్లికార్జునస్వామి, చెంచుల ఆడపడుచు అయిన భౌరమ్మ కళ్యాణాన్ని శనివారం భౌరాపూర్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించగా అమ్మాయి తరపున పెళ్లి పెద్దలుగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, వారి సతీమణి అమల వ్యవహరించగా స్వామివారి తరపున చెంచుపెద్ద శంకరయ్య, వారి

**భక్తి శ్రద్ధలతో మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవారి విగ్రహాల ఊరేగింపు ఎదుర్కోలు**

**ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

సతీమణి రామేశ్వరి పెళ్లి పెద్దలుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి చెంచు ప్రజలు సంవత్సరానికి ఒకసారి మహాశివరాత్రి రోజున భౌరాపూర్‌లో జరిగే ఈ వేడుకను చూడటానికి తండోపతండాలుగా తరలివస్తారు. ఈసారి సైతం రాష్ట్రంలోని నలుమూలల నుండి చెంచులతో పాటు ఇతరులు స్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుకలను తిలకించడానికి తరలివచ్చారు. ఈ వేడుకను అధికారులు, చెంచులు కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో మల్లికార్జున భ్రమరాంబిక కళ్యాణాన్ని జరిపించారు. ఉదయాన్నే చెంచు గిరిజన మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపు చేయగా ఆడమగ తేడా లేకుండా డప్పుల మధ్య సాంప్రదాయ నృత్యాలు చేస్తూ అత్యంత సంతోషం, భక్తి శ్రద్ధలతో మల్లికార్జునస్వామి, భౌరమ్మ విగ్రహాల ఊరేగింపు చేస్తూ ఎదుర్కోళ్లు జరిపించారు. మంచం ముగ్గులు వేసి ఇరువర్గాల గోత్రం వారు స్వామివారిని, అమ్మవారి వివాహ సమ్మతం అడిగి ఏకాభప్రాయం తీసుకున్నారు.

# ఎమ్మెల్సీ కవితతో ఢిల్లీ అధికార ప్రతినిధి మంద భేటీ..

**ఇటిక్యాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మహాశివరాత్రిని పురస్కరించు కుని జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేసేందుకు ఎమ్మెల్సీ కవిత అలంపూర్‌కు చేరుకున్నారు. ఈ సంద ర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, జడ్పీ చైర్మన్ సరిత, గద్వాల, అ లంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహం, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్‌లు మనోరమ, కరుణ, నాయకులు కలిసి టూరిజం హోటల్లో సమావేశమై అలంపూర్ అభివృద్ధి, అమ్మవారి ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. అదేవిధంగా పార్టీ బలోపేతంపై చర్చించినట్లు సమాచారం.



అలంపూర్ టూరిజం హోటల్లో ఎమ్మెల్సీ కవితతో సమావేశమైన ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథం



ఎర్రవల్లి చౌరస్తాలో ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికిన జడ్పీ చైర్మన్ సరిత, గిడ్డంగుల చైర్మన్ సాయిచందు

## ఎర్రవల్లిలో ఎమ్మెల్సీ కవితకు జడ్పీ చైర్‌పర్సన్ ఘనస్వాగతం..

మహాశివరాత్రిని పురస్కరించుకుని జోగులాంబ అమ్మవారిని దర్శించుకునేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, ఎమ్మెల్సీ కవిత అలంపూర్‌కు రానుండగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికారు. అక్కడి నుండి అలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సహకార సంస్థ ఛైర్మన్ సాయిచందు, బిఆర్ఎస్‌వి కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య, కార్యకర్తలు ఉన్నారు.

# నర్మదేశ్వర ఆలయంలో భక్తులను ఆకట్టుకున్న భక్తి కీర్తనలు

**లింగాల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**మండల పరిధలోని కొత్తకుంట పల్లి గ్రామ సమీపంలోని నెల్లికొండపై ఉన్న నర్మదేశ్వర ఆలయం లో శనివారం గురుస్వామి పర్వతాలు ఆధ్వర్యంలో ఇరుముడి, మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శివస్వాముల ఇరుముడి కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భ్రమరాంబి క, మల్లికార్జునస్వామి వారిని పల్లకి సేవలో ఊరేగింపు నిర్వహిం చారు. స్వాములు మాల ధరించి 41 రోజులపాటు నియమ నిష్టల తో దీక్ష పూర్తి చేసుకుని శనివారం ఇరుముడి కార్యక్రమానికి వచ్చిన భక్తులు నెల్లికొండపై ఎటు చూసినా శివనామస్మరణతో మారుమో గింది. భక్తి శ్రద్ధలతో స్వామివారి భజన కీర్తనలకు భక్తులు పులకిం చిపోయారు. గురుస్వామి పర్వతాలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడిని శివస్వాములు తలకెత్తుకుని నర్మదేశ్వర ఆలయం చు ట్టు ప్రదక్షిణలు చేసి ఆలయం నుంచి గ్రామంలోకి ఊరేగింపుగా వెళ్లి శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని పవిత్ర పుణ్యక్షేత్రమైన



మల్లికార్జునస్వామి వారిని ఊరేగింపుగా నిర్వహిస్తున్న శివస్వాములు

శ్రీశైలం తరలివెళ్లారు. అంతకు ముందు భక్తులు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. అదేవిధంగా అంబట్‌పల్లి గ్రామంలో శివస్వా ములు ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో శివస్వాములు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దత్తాత్రేయస్వామి రథోత్సవం..

**జైగురుదత్త నామస్మరణతో మారుమోగిన కృష్ణానది పరివాహక ప్రాంతం**

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మక్తల్ మండ లంలోని వల్లభాపురంలో దత్తాత్రేయ స్వామి రథోత్సవం అంగరం గ వైభవంగా కన్నుల పండువగా శనివారం సాయంత్రం జరిగింది. రథోత్సవానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు జరుపగా బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు కొండయ్య, జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశా రు. వారికి ఆలయధర్మకర్తలు శాలువాతో సన్మానించారు. నారాయ ణపేట జిల్లా మక్తల్ మండలం పస్పుల గ్రామంలో మహాశివరాత్రిని



రథోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు




రథాన్ని లాగుతున్న భక్తులు

పురస్కరించుకుని దత్తాత్రేయ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగం గా శనివారం సాయంత్రం 6 గం.లకు స్వామివారి ఉత్సవాన్ని ఆలయం నుండి మేళ తాళాలతో, భజనలతో పూజారి రాఘవేం దర్ రథోత్సవంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథాన్ని స్వామివారి పాదాల బండ వరకు భక్తులు లాగారు. కార్యక్రమంలో ఎంపిపి వనజ దత్తు, మండల అధ్యక్షులు మైపాల్‌రెడ్డి, బిజెపి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆర్మీ ఫైరింగ్ పోటీలకు ఎంపికైన సైనికుడు

**వెల్దండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి శేఖర్ ఆర్మీలో జవాన్‌గా విధులు నిర్వర్తి స్తున్నాడు. ఇటీవల జరిగిన అంతర్జా తీయ ఆర్మీ ఫైరింగ్ పోటీలకు దేశం తరుపున 4 జవాన్లు ఎంపిక కాగా అందులో కుమ్మరి శేఖర్ కూడా ఉన్నా రు. ఈ పోటీల్లో అనేక దేశాల నుంచి పాల్గొని 400మంది బెటాలియన్ల మధ్య ఫైరింగ్ పోటీలు జరగనున్నాయి. ఫైరింగ్ పోటీలకు ఆర్మీ శేఖర్ ఎంపిక కావడం పట్ల పోతేపల్లి గ్రామస్తులతో పాటు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.



**చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబానికి**

## భద్రత చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ

**ఐపిఎస్ కె. రక్షిత కె.మూర్తి**

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** భద్రత పథకం పోలీసు కుటుంబాలలో కొత్త వెలు గులు నింపడమే కాకుండా వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నదని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. శ నివారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ఇటీవల మరణిం చిన సాయుధ దళ (ఎఆర్) కానిస్టేబుల్ శ్రీనివాసులు సతీమణి కవితకు రూ.20లక్షల భద్రత పథకం కింద చెక్కు అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఆ మె చెప్పారు. పోలీస్ శాఖ చనిపోయిన పోలీసు కుటుంబాల సం క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా పోలీస్ కార్యాలయం ఏఓ తాజుద్దిన్, సీనియర్ అసి స్టెంట్ అశోక్‌శెట్టి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి చెంబు వితరణ

**మల్దకల్, ఫిబ్రవరి18ప్రభాతవార్త:** శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర (తిమ్మప్ప) స్వామికి గద్వాల పట్టణ వాస్తవ్యులు చాగాపు రం నిర్మలప్రదీప్‌కుమార్ 84 గ్రాముల వెండి (రూ.7 వేలు) విలువచేసే వెండి చెంబును శనివారం బహూకరించారు. దేవాలయ చైర్మన్ ప్రహ్లాదరా వు, ఈఓ సత్యాచంద్రారెడ్డికి అందజేయగా అర్చకులు మధుసూదనాచారి పూజలు నిర్వహించి ప్రదీప్‌కుమార్ దంపతులను శాలువాతో సత్కరించారు.



## జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు

**గద్వాల టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వది నం సందర్భంగా అలంపూర్ శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారిని, బాల బ్రహ్మేశ్వర స్వామిలను దర్శించుకునేందుకు ఎమ్మెల్సీ కవి తకు జిల్లా ఎస్పీ సృజన పూలమొక్క అందజేసి స్వాగతం పలికా రు. ప్రముఖుల దర్శనం తరువాత మహాశివరాత్రి పర్వదిన సం దర్భంగా జిల్లా ఎస్పీ సృజన దంపతులు అలంపూర్ శ్రీశ్రీశ్రీ జోగులాంబ అమ్మవారిని బాలబ్రహ్మేశ్వర స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా అలంపూర్ క్షేత్రానికి వచ్చే ప్రముఖులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు.



# తెలంగాణ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారు

◆ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత
◆ ఘనస్వాగతం పలికిన నడిగడ్డ ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఇటిక్యాల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ముఖ్యంమంత్రి కెసిఆర్ తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను ఆ రాష్ట్రాల ప్రజలు కూడా తమకు కావాలని కోరుకుంటున్నారని జోగులాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధి, నియోజకవర్గ పట్టణ అభివృద్ధపై ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని జోగులాంబ అమ్మవారి దర్శనానికి రాగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, అలంపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఎమ్మెల్యే అబ్రహాం,అదేవిధంగా గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి,ఈఓ పురెందర్‌కుమార్, ఆలయ ప్రధానార్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయం, ఆలయంలోని మరికొన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రత్యేక పూజలు ఆలయంలో చేయించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ దేశంలో విపరీత ధోరణలు నెలకొన్నాయని అదేవిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రజలు కావాలని కోరు కుంటున్నారని ఈ కారణంగానే జాతీయ స్థాయిలో సీఎం కెసిఆర్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు చేశారని వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాలలో పర్యటించి పార్టీని బలోపే తం చేయనున్నారని ఆమె వెల్లడించారు. అంతేకాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పాలమూరు జిల్లాలో వలసలు తగ్గాయని ఇతర రాష్ట్రాల ప్రజలు పాలమూరు జిల్లాకు రావడం జరుగుతుందని చెప్పారు. సీఎం కెసిఆర్ అలంపూర్ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు దృష్టి పెట్టారని అలాగే పట్టణ అభివృద్ధి జరుగుతుందని జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నానని మహాశివరాత్రి సందర్భంగా జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితకు అమ్మవారి శేశాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అమ్మవారి మెమెం టోను అందజేశారు.



అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు

సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సహకార సంస్థ ఛైర్మన్ సాయిచందు, రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అబ్ర హాం, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి, జిల్లా గ్రంథా లయ సంస్థ ఛైర్మన్ రామన్‌గౌడ్, మున్సిపల్ ఛైర్మన్లు మనోరమ, కరుణ, గట్టు ఎంపిపి విజయ్‌కుమార్, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మనోరమ,నాయకులు అజయ్,బాలకృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి,కిశోర్, ఆలయ ఈఓ పురెందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత



అమ్మవారి మెమెంటోను ఎమ్మెల్సీ కవితకు అందిస్తున్న ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

## పురపాలక విద్యుత్ పరికరాల కొనుగోలుపై ఫిర్యాదు



పురపాలక కమిషనర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**అమరచింత,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** పట్టణంలో పురపాలక సంఘం విద్యుత్ పరికరాలు గత 2020,2021,2022 సంవత్సరాలలో విద్యుత్ పరికరాల కొనుగోలుపై పురపాలక కమిషనర్ ఖాజాకు పట్టణ మైనార్టీ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అద్యక్షులు అయుబ్, తౌఫిక్, అశులు మాట్లాడుతూ పురపాలక సంఘంలో గత 2020,2021,2022 సంవత్సరంలో కొనుగోలు చేసిన విద్యుత్ పరికరాలు తీగలు, వీధి దీపాలు, స్విచ్‌లు, బోర్డులు, ఫ్యానులు, ట్యూబులు, విద్యుత్‌కు సంబంధించిన పరికరాలు, వాటర్ లైన్లకు సంబంధించిన ప్లంబింగ్ పైపులు వాటికైనా ఖర్చు, వాటి కొనుగోలుకు సంబంధించిన బిల్లులు, రసీదులు ఇవ్వాలని కోరారు. పురపాలక విదునయత్ పరికరాల కొనుగోలు టెండర్ వేయకుండా బయట కొనుగోలు చేసి లక్షల్లో అవినీతి జరిగిందని తెలిపారు. ఈ పూర్తి సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలు రాత పూర్వకంగా ఇవ్వాలని, దీనికి సంబంధించిన జిరాక్స్ ఖర్చులు తామే భరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ కాంగ్రెస్ నాయకులు కాసిం, అక్బర్, అబిద్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం కోసం లక్ష రూపాయల విరాళం ఇచ్చిన ఎంపిపి మెగారెడ్డి



హిందూవాహిని సభ్యులకు లక్ష రూపాయలు విరాళం ఇస్తున్న ఎంపిపి మెఘారెడ్డి

**పెద్దమందడి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ కళాశాల ముందు ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఎంపిపి మెగారెడ్డి లక్ష రూపాయల విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 ఏళ్ల వయసు నుండి 27 ఏళ్లపాటు అనేక రకాల యుద్ధాలలో మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి హైందవ సామ్రా జ్యాన్ని స్థాపించిన యోధుడు భారతదేశ యువతకు ధీర త్వానికి నాయ కత్వ లక్షణానికి ఆదర్శవంతుడని అన్నారు. భారతీయుల్లో హిందూ చైత న్యానికి భారత మాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ విగ్రహా విష్కరణ ఖర్చుల కొరకై ఎంపిపి వనపర్తి,వనపర్తి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మీడియా ఇంఛార్జి బచ్చురాము ఆధ్వర్యంలో హిందూవాహిని జిల్లా అధ్యక్షులు అరుణ్ కుమార్‌కు అందజేశారు. ఎంపిపికి జిల్లా హిందూ వాహిని తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా రామకృష్ణ పరమహంస జయంతి



అనాథ విద్యార్థులకు యోగాసన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**జడ్చర్ల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** రామకృష్ణ పరమహంస జయంతిని పురస్కరించుకుని శనివారం బాదేపల్లి పట్టణంలోని సంస్కార భారతి ఆశ్రమంలో రామకృష్ణపరమహంస చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అనాథ విద్యార్థులకు యోగాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన కర్ణెకోట రమేష్ విద్యార్థులకు రామకృష్ణ పరమహంస జీవిత చరిత్రతో పాటు రామకృష్ణ పరమహంస బాల్యదశ నుంచి లలిత కళలు చిత్రకళ యోగా ఆధ్యాత్మిక దైవభక్తి మార్గంలో అనేక సేవా కార్యక్రమంలో పాల్గొనేవారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగాసనాల పోటీ నిర్వహించారు. విద్యార్థుల యోగాస నాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యు లు జైపాల్‌రెడ్డి, గోనెల రాధాకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివరాత్రి మహోత్సవాలు



**మూసాపేట,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మహాశివరాత్రిని పురస్క రించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం అంగరంగ వైభ వంగా శివరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. ఆలయాలను దీపాల అలంకరణతో అలంకరించి ఒంటిపూట ఉపవాసం ఉండి భక్తి శ్రద్ధలతో శివ స్మరణ చేసుకుంటూ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

బిఆర్ఎస్, బిజెపిలు ఎన్ని కుట్రలు పన్నినా..

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

◆ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి నిర్మాణం కోసం రూ. ఐదు లక్షలు ఇస్తాం
◆ రైతులకు తక్షణమే రెండు లక్షల రుణమాఫీ
◆ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధ కేశం నాగరాజుగౌడ్

**అమరచింత,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎటు చూసినా నేటికి ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికి ఇంటి నిర్మాణాల కోసం ఐదు లక్షల రూపాయలను ఇస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశం నాగరాజుగౌడ్ అన్నారు. శనివారం ఆత్మకూర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కటిస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ 9 ఏళ్ల పాలన పూర్తి అయినా ఆ హామీని అమలు పరచకపోవడం మోసపూరితమే అని అన్నారు. ఇదిగో రుణమాఫీ, అదిగో రుణమాఫీ అంటూ బడ్జెట్లో నిధులు కేటాయిస్తున్నారే తప్ప నేటికి రైతుల రుణాలు మాఫీ కాలేదని, కొత్త రుణాలు తీసుకుందామంటే



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బ్యాంకుల్లో రైతులకు రుణాలు ఇవ్వడం లేదని, అడుగడుగునా రైతులను దగా చేస్తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంగా రెండు లక్షల రూపాయల రుణాన్ని మాఫీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టపడి ఎన్నో లక్షల కోట్ల ఆస్తులను కూడబెట్టిందని నేడు ఆ ఆస్తులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన ప్రియమిత్రుడు ఆదానికి అప్పనంగా కట్టబెడుతున్నారని అన్నారు. రూ. 400లు ఉన్న సిలిండర్ ధర నేడు రూ. 1150కు చేరిందని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని, పెట్రోల్, డీజిల్ ధరలు రెండింతలు పెరిగాయని సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిత్యావసర సరుకుల ధరలను తగ్గించడంతో పాటు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల ప్రభుత్వాలకు రోజులు దగ్గర పడ్డాయని ఎన్నికల కోసం ప్రజలందరు ఎదురు చూస్తున్నారని కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని సుస్థిర పాలన సాధ్యమని త్వరలోనే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాబోతుందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు తులసి రాజ్ యాదవ్, మండల అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు జూరాల పరమేష్, ఆత్మకూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, జూరాల మధు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 9ఏళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశ అవినీతి కుటుంబ పాలన సాగిస్తోంది

● బీజేపీ యువమోర్చ మండల ప్రధాన కార్యదర్శి శక్తికేంద్ర ఇంఛార్జ్ రాకేష్‌రెడ్డి

**వనపర్తి రూరల్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాజపేట గ్రామంలో శక్తి కేంద్రం కార్నర్ మిటింగ్ యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్ర ఇంచార్జీ రాకేష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ఇంచార్జీ బి.కృష్ణ మాట్లాడుతూ 9ఏళ్లుగా రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశ, అవినీతి కుటుంబపాలన సాగిస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అబద్దాలు, మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని నమ్మి నాన బోస్తే పుచ్చి బుర్రెలైనట్టు కేసీఆరన కు ముఖ్యమంత్రిగా అవకాశం ఇస్తే ప్రజలను నిట్టనిలువునా మోసం చేశాడని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారుల ఆశయాలకు గండికొట్టారని విద్యా, వైద్య వ్యవస్థలు అస్తవస్తంగా మారాయని, మిగులు ఆదాయంతో ఏర్పడ్డ రాష్ట్రాన్ని రూ.5లక్షలకోట్ల అప్పులు చేశాడని, రాష్ట్రంలో కేంద్ర నిధులతో నిర్మాణాలు అయిన జాతీయ రహదారులు తప్ప మిగతా రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కేసీఆర్ నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదని, కొత్త పెన్షన్, రేషన్ కార్డులు ఇవ్వనేలేదని, ధరణి పేరుతో రైతులను గోసపెడుతూ సగం భూముల్ని ధరణిలో నమోదు చేయకుండా బీఆర్ఎస్ నాయకులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, కేంద్ర ప్రభుత్వాల పథకాల పేర్లు మార్చి తమ పథకాలుగా చెప్పుకుంటూ నిధులను దారి మళ్లి ంచి, అక్రమాలకు అవినీతి పాల్పడుతున్న కేసీఆర్, ఆయన కుటుంబ జైలుకు వెళ్లడం ఖాయమని ఢిల్లీ లిక్కర్ స్కాము సూత్రధారి ఎమ్మెల్సీ కవిత దంపతులను సీబీఐ ఏ క్షణమైన అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయని ఆ విషయాన్ని ప్రజల దృష్టి మళ్లించడానికి బీఆర్ఎస్ పేరుతో డ్రామాలాడుతున్నాడని విమర్శించారు. ఈ



సమావేశంలో మాట్లాడుతున్న యువమోర్చ మండల ప్రధానకార్యదర్శి రాకేష్‌రెడ్డి

సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, యువమోర్చ అధ్యక్షులు అను జ్ఞారెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దుల దేవేందర్, మండల నాయకులు పసుపుల సుదర్శన్, బూత్ కమిటీ అధ్యక్షులు నరేష్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅంతర లింగేశ్వర కళ్యాణోత్సవం

**గండీడ్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సల్కర్‌పేట వరహాగిరిపల్లి అంతర్గంగా దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ఉదయం 6 గం.లకు గణపతిపూజ, 7 గం.లకు పంచామృత అభిషేకాలు, మహారుద్రాభిషేకం అనంతరం అలంకరణ పంచహారతులు, భజన, రాత్రి 8 గం.లకు విశేష అబిషేకాలు, అఖండ భజన రాత్రి 5 గం.లకు శివపార్వతుల కళ్యాణం నిర్వహించబడ్డాయి. శివస్తుతి శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. స్వామివారికి మంగళ నీరాజనములు భక్తితో సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ప్రతి ఒక్కరికి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు గిరమోని కిష్టయ్య,గిరమోని శ్రీనివాస్,అంజిలయ్య, లక్ష్మీనారాయణ, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



శ్రీ అంతర లింగేశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## కిటకిటలాడిన శైవక్షేత్రాలు



స్వామివారి దర్శనానికి క్యూలో నిల్చున్న భక్తులు

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో మహాశివరాత్రి పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తుల తాకిడి ఉపవాస దీక్షలతో పెద్ద ఎత్తున శివాలయాలను భక్తులు దర్శించుకున్నారు. మక్తల్ పట్టణంలోని పలు శైవక్షేత్రాలు శివనామ స్మరణతో పోటెత్తిన భక్తులు. మహిళలు, పురుషులు,యువకులు శివుని దర్శనానికి క్యూ కట్టారు. అతి పురాతనమైన మల్లికార్జునస్వామి, కుంభేశ్వర, నగరేశ్వర,ఉమామహేశ్వర, ఆంజనేయస్వామి మంది రాలలో భక్తులు పూజలు నిర్వహించారు.స్వామివారి దర్శనానికి ఉదయం నుంచే భక్తులు శివాలయాల్లో పోటెత్తారు. మల్లికార్జునస్వామి దేవాలయంలో ఆలయ పూజారి తిప్పయ్యస్వామి ఆధ్వర్యంలో మహారుద్రాభిషేకం చేయడానికిఅత్యంత ప్రాధాన్యత ఇచ్చారు.రాజకీయ నాయకులు,అధికారులు స్వామికి రుద్రాభిషేకం జరిగింది. వందలాది మంది భక్తులు ఆలయం దగ్గర పోటెత్తడంతో క్రమ పద్దతిలో పంపించడానికి ఎస్సై పర్వతాలు, సిఐ సీతయ్యలు పర్యవేక్షించారు.

## భౌరాపూర్ జాతరలో రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

● ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**లింగాల,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** చెంచుల జాతర బౌరాపూర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చెంచులకు వైద్య శిబిరం, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బౌరాపూర్ జాతరలో చెంచుల కోసం రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం,పండ్ల పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా రెడ్‌క్రాస్ ద్వారా ఆదర్శవంతమైన సేవా కార్యక్రమాలు చేస్తూ, నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం పని చేస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ సి.రమేషరెడ్డి, వైస్ ఛైర్మన్ శ్రీధర్,యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డి.కుమార్, మేనేజింగ్ కమిటి సభ్యులు కృష్ణారావు, అశోక్ ప్రసాద్, డా.గౌతమ్, వైద్యాధికారులు ఓ.శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



భక్తులకు పండ్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

IN THE COURT OF THE 18 SENIOR CIVIL JUDGE : C.C.C.: AT HYDERABAD

Between:
**UCO Bank** ...Plaintiff
AND
**B. Pavani and others** ...Defendants

To,
1) **Ms B.Pavani** D/o B.Madhava Reddy, aged 30 years
2) **Mr. B.Madhava Reddy,** S/o Buchi Reddy, aged about 61 years
3) **Mrs. T.Prameela** W/o B.Madhava Reddy, aged about 51 years
All R/o A-1 Block, Plot No.9, Venkateswara Colony, Mahaboob Nagar-509001

TAKE notice that the plaintiff Bank has filed the above suit against all of you for recovery of Rs.4,53,053/-
YOU are hereby required to appear before the above Court on 09.03.2023 at 10.30 A.M. in person or through Advocate and to answer the suit claim by filing written statement. Otherwise the suit will be proceeded as per law.
(BY ORDER OF THE COURT)
**Sd/- M. KESHAVA RAO,**
**Advocate**
1-5-817/3, Road No.3B, New Maruthi Nagar, Kothapet, Hyderabad.
Mobile: **9246536476**

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు


రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి తదితరులు


వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్ శ్రీవాణి

**ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పరస్కరించుకుని ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, హబ్సిగూడ, చిలుకానగర్, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లోని శివాలయాలకు శనివారం ఉదయంనుంచే భక్తులు పోటెత్తారు. రామంతాపూర్‌లోని పురాతన శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వెల్లంకి నరేందర్‌ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శుక్రవారం రాత్రి జరిగిన స్వామివారి ఊరేగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావ్, కక్కిరేణి చేతన, పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి మాజీ చైర్మన్ ఎం.దయాకర్‌రెడ్డి, అర్చకులు మోత్కూరి శేఖర్‌బాబు శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

**చిలుకానగర్‌లో..** చిలుకానగర్ శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటి అధ్యక్షుడు బూర్గుల రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొంపల్లి బాలరాజు, ఆలయ కమిటి నేతలు దాసరి కృష్ణ, జెల్లి మోహన్ తదితరుల ఆధ్వర్యంలో ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సం ఘనంగా నిర్వహించారు.

## శివనామస్మరణలో మార్మోగిన ఆలయాలు


జిల్లెలగూడ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బాలాపూర్ మండలంలోని శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. పవిత్ర పర్వదినం కావడంతో మండలంలోని జిల్లెలగూడ, మీర్‌పేట్, బడంగ్‌పేట్, గుర్రంగూడ, బాలాపూర్ తదితరగ్రామాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. జిల్లెలగూడలోని పురాతన శివాలయంలో, మీర్‌పేట్‌లోని కాశీనర్మదేశ్వర స్వామి ఆలయంలో, గుర్రంగూడ బృందావన్ కాలనీలో ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో, బడంగ్‌పేట్‌లో శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో, బాలాపూర్‌లోని మహాదేవర ఆలయంలో శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

## ఆధిపత్యాన్ని మూఢత్వాన్ని ప్రతి ఘటించడమే భాగ్యరెడ్డివర్మకు నివాళి


భాగ్యరెడ్డివర్మకు నివాళులర్పిస్తున్న జెఎసి నాయకులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** అధిపత్యాలను మనువాదాన్ని ప్రతిఘటించడంద్వారానే మహనీయుల లక్ష్యాలు సాధించుకోవాలని సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ చూపిన బాటలో మూఢనమ్మకాలను పారద్రోలే కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని స్వేచ్ఛ జెఎసి రాష్ట్ర నాయకులు ఎ.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. భాగ్యోదయం పేరుతో 10వ తరగతి టెక్స్ట్ బుక్‌లోని భాగ్యరెడ్డి వర్మ జీవిత పాఠం బహిరంగ బోధన కార్యక్రమాన్ని స్వేచ్ఛ జేఏసి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భాగ్యరెడ్డివర్మ మూఢనమ్మకాలు, జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా తుదిశ్వాస వరకు పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, కేవీపీఎస్, సీఐటీయూ, ఎస్‌ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మినగర్‌లో బిజెపి కార్నర్ మీటింగ్


సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్వేత

**సైదాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రజాగోస-బిజెపి భరోసా సమావేశాల్లో భాగంగా ఐఎస్ సదన్ డివిజన్ లక్ష్మినగర్‌లో కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్‌రెడ్డి, కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, అమరేష్‌రెడ్డితో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు


పూజలు నిర్వహిస్తున్న స్వాతి అమరేందర్‌రెడ్డి దంపతులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటి మునగనూర్ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

## మహాశివరాత్రి శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఈస్ట్‌ఆనంద్‌భాగ్ డివిజన్ సిపైల్ కాలనీలోని సిద్ధివినాయక దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓంప్రకాష్, సోమయ్య, జగన్మోహన్, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు


మినీ శిల్పారామంలో ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని మినీ శిల్పారామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సరస్వతి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు భవిష్య నిఖిల్ శిష్య బృందంచే భరత నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పాంజలి, మహాగణపతిమ్, గరుడ గమన, స్వాగతం కృష్ణ, మాణిక్య మీనం, కృష్ణ కలయంసఖి, మహాలక్ష్మి స్తోత్రం, రామకోదండరామ, కోలాటం, రామచంద్రాయ తదితర అంశాలను కళాకారులు వినీత, ద్యుతి, దీక్షిత, గాయత్రి, అక్షయ, అవంతిక, కౌశిక, శృతి తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన వస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## ద్వారకామాయి పీఠంలో ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకాలు


పూజలు నిర్వహించిన పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రశాంతిహిల్స్‌లోనున్న శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో శనివారం మహా శివరాత్రి పర్వదిన పూజలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి అయిన శ్రీ పాద శ్రీవల్లభులవంశంలో 34వతరానికి చెందిన పూజ్యశ్రీ గోపాల కృష్ణానంద స్వామీజీ ఆధ్వర్యంలో పర్వదిన పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఇందులో భాగంగా బాబా సన్నిధిలో ప్రతిష్ఠించిన మహిమాన్విత శివలింగానికి స్వామీజీ ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. అదే విధంగా బాబాకు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో పీఠం మాతాజీ మల్లాది విజయశ్రీ, బాబా భక్తులు లలిత్ సాయికుమార్, రాధాకృష్ణ, సూర్యనారాయణరెడ్డి, జమునారెడ్డి, అనితారెడ్డి, లక్ష్మణాచారి, శోభారెడ్డి, శ్రీనివాస్, సాయి, శశికళ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు, భూకబ్జాలపై బిజెపి పోరాటం : చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి


శక్తి కేంద్రం సమావేశంలో ప్రసంగిస్తున్న చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు, అధికార పార్టీ నేతల అక్రమాలపై బిజెపి పోరాటాలు చేస్తుందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ బిజెపి శక్తి కేంద్రంలో జరిగిన కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అల్మాస్‌గూడలో పాత కాలనీలు ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ అక్రమ లే ఔట్లలో ఏర ్పడిన కాలనీల్లో అభివృద్ధి లేదనీ అదే విధంగా పార్కు స్థలాలను సైతం కబ్జాదారులు వదలలేదని ఆయన ఆరోపించారు. కాలనీలసమస్యలు, కబ్జాలపై బిజెపి రానున్న రోజుల్లో పోరాటాలు చేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి శూరకర్ణారెడ్డి, జక్కిడి జంగారెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డి, అల్మాస్‌గూడ డివిజన్లలోని బూత్ కమిటీల అధ్యక్షులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సరూర్‌నగర్‌లో ఉపాధ్యాయ ఎన్నికల సన్నాహక సమావేశం


సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీవాణి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి సన్నాక సమావేశం సరూర్‌నగర్ బిజెపి కార్యాలయంలో నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ దిల్‌సుఖ్‌నగర్ బాగ్ సంపర్క ప్రముఖ్ నరసింహ, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఆరుట్ల సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎన్నికలలో అభ్యర్థిని గెలిపించేందుకు వ్యూహరచన చేశారు.

## క్రీడలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి : దేప


బ్యాటింగ్ చేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** క్రీడల ద్వారా పోటీ తత్వం పెరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ విక్టోరియా మెమోరియల్ హోమ్స్‌లో బీసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య, వేముల రామకృష్ణ అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ముఖ్య అతిథిగా భాస్కర్‌రెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సంద్బంగా ఆయన మాట్లాడుతూ గురుకుల విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసి సంఘం నాయకులు గట్ల రవీంద్ర (హైటెక్ రాము), తలాటి రమేష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యనారాయణ, చౌటుపల్లి సురేష్, జంగం తిరుపతి, కట్టా హరీష్, సుచిత్‌కుమార్, నాగరాజు, సుధాకర్‌గౌడ్, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో కల్యాణ మండపం


లక్ష్మినారాయణకాలనీలో కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ లక్ష్మినారాయణకాలనీలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన స్వామి వారి కల్యాణ మండపాన్ని శనివారం కార్పొరేటర్ మందముల్ల రజితపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం అభివృద్ధికి తమ వంతు చేయూత అందిస్తున్నామన్నారు. ఆలయంలో కల్యాణ మండపం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. భక్తులకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లుకాస్, వాసిరెడ్డి శ్రీధర్ ప్రసాద్, నాగేశ్వర్‌రావు, అశోక్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, బ్రహ్మాచారి, మాచర్ల ప్రతిభ, మధుబాబు, పెద్ద వెంకట్ రెడ్డి, అశోక్‌గౌడ్, బిక్షపతిచారి, పల్లె రవికుమార్, జాకిర్, చిన్న ప్రసాద్, ప్రదీప్, దుర్గా ప్రసాద్, నాగరాజు, అరవింద్, నిరంజన్‌రావు, మీసాల రాములు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యకు దేప దంపతుల పూజలు


పూజలు చేస్తున్న దేప సురేఖభాస్కర్‌రెడ్డి దంపతులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్ అల్కాపురికాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జునస్వామి దేవాలయంలో ఆర్కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి కుటుంబ సమేతంగ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద్బంగా మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో దినదినం అభివృద్ధి చెంది, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పగడాల శ్రీశైలం, పెద్దపూర సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి బిజెపి పోరాటం : సామ రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సామ రంగారెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** డివిజన్లో సమస్యలు పరిష్కారం అయ్యేవరకు బిజెపి పోరాటం కొనసాగిస్తుందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి పేర్కొన్నారు. ప్రజా గోస బిజెపి భరోసా గడ్డిఅన్నారం డివిజన్ కోదండరామ్‌నగర్‌లో కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ శక్తి కేంద్ర పరిధిలో పర్యటిస్తుంటే అనేక సమస్యలు బయటపడ్డాయన్నారు. మ్యాన్ హోల్‌లో డీసీఎం కూలి 2 నెలలు గడుస్తున్నా మ్యాన్‌హోల్‌ను రిపేర్ చేయలేదన్నారు. సమస్యలు తెలుసుకొని ప్రజలకు భరోసా ఇవ్వడం కోసమే శక్తి కేంద్రం ద్వారా పోరాడి, ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ డబల్‌ఇంజన్ సర్కార్‌ద్వారా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు దాసరి జయప్రకాష్, ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, గిరీష్‌గౌడ్, గిరీష్, హర్ష, బీష్మ పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి ఆలయానికి కార్పొరేటర్ సతీష్ విరాళం

**రామంతాపూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని పురాతన శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం అభివృద్ధికి జవహర్‌నగర్ కార్పొరేటర్ సతీష్‌కుమార్ శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయం వెనుక నిర్మిస్తున్న కల్యాణ మండపం నిర్మాణం కోసం తన స్వయంగా రూ. లక్ష 116 విరాళం అందజేశారు. దేవాదాయశాఖ డిప్యూటికలెక్టర్ రమాదేవి, ఆలయం కార్యనిర్వహణ అధికారి వెల్లంకి నరేందర్, ఆలయం మాజీ చైర్మన్ ఎం.దయాకర్‌రెడ్డి తదితరుల చేతుల మీదుగా కార్పొరేటర్ సతీష్‌కుమార్ విరాళం అందజేశారు.

## తెలంగాణ పేరును జాతీయ స్థాయికి చాటిన ఇన్‌స్పెక్టర్ మన్మోహన్



పోలీస్ డ్యూటీ మీట్లో బంగారు పతకం అందుకుంటున్న దృశ్యం

**కుషాయిగూడ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ పోలీసు వ్యవస్థకు గర్వకారణమని రాచకొండ పోలీసు వ్యవస్థ ప్రశంసిస్తోంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న గత కుషాయిగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎల్లంల మన్మోహన్‌యాదవ్ మధ్యప్రదేశ్ భూపాల్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లా పరీక్షల్లో ప్రథమ స్థానాన్ని జాతీయస్థాయిలో సాధించిన సందర్భంగా ఆయనకి బంగారు పతకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో బంగారు పతకం సాధించడానికి తన గురువు అప్పటి ఇన్‌స్పెక్టర్, నేటి రాచకొండ ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీ ప్రతాప్‌మూలంగా 2012 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తన గురువుతో పాటు మూడు పథకాలను సాధించానని తెలిపారు. జాతీయ బ్యూటీ మీట్‌లో అందజేసే ఐదు విభాగాల పరీక్షల్లో లా న్యాయ విభాగంపై బంగారు పతకం సాధించడం అరుదైనదని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

## ప్రజల సంక్షేమానికి కృషి : కార్పొరేటర్


శంకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న వెంకటరమణ తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని బేగంబజార్‌డివిజన్ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ పేర్కొన్నారు. 4 పర్యాయాలు కార్పొరేటర్‌గా ఎన్నికవడంతోపాటు జిహెచ్ఎంసి ఫ్లోర్‌లీడర్‌గా నియమితులైన శంకర్‌యాదవ్‌ను హైదరాబాద్ ఆనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ ఆధ్వర్యంలో వ్యాపారస్తుల బృందం ఘనంగా సన్మానించారు. శంకర్‌యాదవ్ భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని వెంకటరమణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, తరుణ్‌కుమార్, బండారు శ్రీనివాస్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా పూజలు



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు


పూజలు నిర్వహిస్తున్న ముద్దగౌని లక్ష్మిప్రసన్న తదితరులు

**వనస్థలిపురం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్, సాగర్‌కాంప్లెక్స్ ఫేస్-2కాలనీలో శ్రీ రేణుక రాజేశ్వరిపీఠం జగన్మాత సేవలో మొల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాన్య రుద్ర సహిత నవ చండీ మహా యాగంలో 2వరోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి, సిఐ సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రదీప్, రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

**సోమనాథ క్షేత్రంలో...** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ సాయిరాంకాలనీ సోమనాథక్షేత్రంలో మహాశివుణ్ణి దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.కౌశిక్‌మహర్షి, కె.రఘు, సంజీవ, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్బంగా భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు


శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి దంపతులు


పూజలు చేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, వాసుదేవ్‌గౌడ్

**తార్నాక, నాచారం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని తార్నాక డివిజన్‌లోని ఆయా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. విజయ డెయిరీ క్వాటర్స్ ముత్తమ్మతోటలో ఉన్న శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చి శివుడిని దర్శించుకున్నారు. అదేవిదంగా లాలాపేట్, ఇందిరానగర్ తదిర ప్రాంతాల్లో ఉన్న శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రవితో పాటు పలువురు పాల్గొన్నారు. అదేవిదంగా కీసరగుట్టలోని శ్రీరామలింగేశ్వర స్వామిని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

**మల్లాపూర్ డివిజన్‌లో..** మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మినగర్ నందీశ్వరాలయంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, నాయకులతో కలసి అమ్మవారికి, శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తండా వాసుదేవ్ గౌడ్, శ్రవణ్, ప్రవీణ్, రఘు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం


శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్న దేవాలయం సభ్యులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** నాగోలు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతులకళ్యాణం మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాగోలు శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి, శ్రీ మరకత లింగ దేవాలయంలో శనివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అభిషేకాలు వేదబ్రాహ్మణుల మంత్రంమధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు పెద్దఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేవాలయం చైర్మన్ ఎగ్గే మల్లేశం, డైరెక్టర్లు అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రాల ముత్యాలుగౌడ్, కట్ట ఈశ్వరయ్యగౌడ్, నాగోల్ సుధాకర్‌చారి, కొలను నరసింహగౌడ్, చంద్రశేఖర్ ఆజాద్, బద్దం మహేందర్‌గౌడ్, రామకృష్ణగౌడ్, చెరుకు మధుసూదన్‌గౌడ్, రంజిత్, బద్దం ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పూజల్లో పాల్గొన్న సుందర్‌రెడ్డి దంపతులు

**సైదాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మహా శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో దేవాలయాలు మార్మోగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శివుడికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ ఆవరణలోని శివాలయాలు భక్తులతో సందడిగా మారాయి. చంపాపేట, సైదాబాద్, ఐఎస్ సదన్, లింగోజిగూడ డివిజన్లలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## మలక్‌పేటలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు


పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు


పూజలు నిర్వహిస్తున్న చైర్మన్ బాబు సుదర్శన్ తదితరులు


పూజలు నిర్వహిస్తున్న స్వామి సూర్య పాదజీ, స్వామి రిషిదేవరత్ తదితరులు


పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి దంపతులు


పూజలు నిర్వహిస్తున్న రవికుమార్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు


హరిహర క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ పూజారులు, పాల్గొన్న భక్తులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మలక్‌పేటలోని పలు దేవాలయాలలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ మలక్‌పేటలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో చైర్మన్ బాబు సుదర్శన్ ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒ మార్కండేయ, అమర్‌నాథ్‌గౌడ్, నర్సింగ్‌రావు, ఆలయ పూజారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**సలీంనగర్‌లో...** సలీంనగర్ శ్రీషిర్డీసాయి సంస్థాన్‌లో చైర్మన్ రమేష్‌రెడ్డి పర్యవేక్షణలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, రఘురాజ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో...** ప్రముఖ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలో స్వామి సూర్యపాదజీ, స్వామి రిషి దేవరత్‌లో ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దదువై రాధాకృష్ణ, మణినాయుడు, రామకృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కార్పొరేటర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో..** దిల్‌సుక్‌నగర్ హనుమాన్ దేవాలయం, వెస్ట్ ప్రశాంత్‌నగర్ దేవాలయంలో మూసారాంబాగ్‌డివిజన్ కారో ్పరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, మధుసూదన్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ, హరిగోవింద్ ప్రసాద్, మదుకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**మల్లికార్జున ఆలయంలో...** ఓల్డ్ మలక్‌పేట మల్లికార్జున ఆలయంలో ఉత్సవ కమిటీ చైర్మన్ చౌకి రవికుమార్, పోచమ్మ ఆలయ ప్రతినిధి కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కె.రాజు, రామకృష్ణ, నిర్వాహకులు తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

**హరిహరక్షేత్రంలో...** మలక్‌పేటపల్టాన్‌లోని హరిహర క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సూగూరు రమేష్, ఇఒ మార్తండరావు, అర్చకులు మంగళగిరి శ్రీనివాసాచార్యులు, చంద్రశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.